హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# ఇదిగో

**మూలవాక్యము:- యోహా 19:5**

ఆ ముండ్ల కిరీటమును ఊదారంగు వస్త్రమును ధరించినవాడై, యేసు వెలుపలికి రాగా, పిలాతు ఇదిగో ఈ మనుష్యుడు అని వారితో చెప్పెను.

**యోహా 19:14** ఆ దినము పస్కాను సిద్ధపరచు దినము; అప్పుడు ఉదయము ఆరు గంటలు కావచ్చెను. అతడు ఇదిగో మీ రాజు అని యూదులతో చెప్పగా

"ఇదిగో" మనం తరచూ వినే పదం. మన ఇళ్లలో ఈ పదాన్ని ఏయే సందర్భలలో వాడుచున్నామో మనం జ్ఞాపకం చేసుకుందాం.

* తల్లిదండ్రులు పిల్లలను హెచ్చరించాల్సి వచ్చినప్పుడు "ఇదిగో" అని వేలు చూపుతూ ఉంటారు.

ఉదా:- అక్కడ పిచ్చివాడు ఉన్నాడు అక్కడికి వెళ్లొద్దు అంటుంటారు.

* తలిదండ్రులు పిల్లలను బెదిరించుటకు భయపెట్టుటకు "ఇదిగో" అంటుంటారు.

ఉదా:- పిల్లలు మాట వినకపోతే మిమ్మల్ని హాస్టల్లో వదిలేస్తాం, అన్నం తినకపోతే దొంగ వస్తున్నాడు, పోలీసు వస్తున్నాడు అని బెదిరించి భయపెడుతూ ఉంటారు.

* తలిదండ్రులు పిల్లలను బుజ్జగించునప్పుడు "ఇదిగో" "ఇదిగో" అంటుంటారు.

ఉదా:- పిల్లలకు వారు అడిగినది ఏదైన కొనివ్వకపోతే వారు అలిగినప్పుడు తిరిగి వారిని మాములు స్థితికి తీసుకురావాలంటే ఇదిగో ఇదిగో అని బుజ్జగిస్తారు.

* తలిదండ్రులు పిల్లలను ధైర్యపరచునప్పుడు "ఇదిగో" అని మాట్లాడుతుంటారు.

ఉదా:- కుక్క మొరిగినప్పుడు పిల్లలు భయపడితే, ఇదిగో నేనున్నాను. అది నీ దగ్గరకు రాదు అని ధైర్యపరస్తుంటారు.

ఇలా అనేక సందర్భాలలో "ఇదిగో" అనే మాట మనము ఉపయోగిస్తున్నాము. పరిశుద్ధ గ్రంధంలో దేవుడు కూడా "ఇదిగో" అంటూ అనేక సందర్భాలలో ఉపయోగించారు. వాటిని ధ్యానము చేసుకుందాం.

## ❖ ఇచ్చునప్పుడు:-

### 1. ఆహారమిచ్చుటకు:- ఆది 1:29

దేవుడు ఇదిగో భూమి మీద నున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలము గల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను; అవి మీకాహారమగును.

**2. నిబంధన నియమించుటకు:- ఆది 17:3**

అబ్రాము సాగిలపడి యుండగా దేవుడతనితో మాటలాడి ఇదిగో నేను నియమించిన నా నిబంధన నీతో చేసియున్నాను.

**3. ఇష్మాయేలుకు ఆశీర్వాదము ఇచ్చుటకు:- ఆది 17:20**

అప్పుడు అబ్రాహాము తన కుమారుడైన ఇష్మాయేలును, తన యింట పుట్టిన వారినందరిని, తన వెండితో కొనబడిన వారినందరిని, అబ్రాహాము ఇంటి మనుష్యులలో ప్రతి వానిని పట్టుకొని దేవుడు తనతో చెప్పిన ప్రకారము ఆ దినమందే వారి వారి గోప్యాంగ చర్మమున సున్నతి చేసెను.

**4. దశమ భాగములను స్వాస్థ్యముగా ఇచ్చితిని:- సంఖ్యా 18:21**

ఇదిగో లేవీయులు చేయు సేవకు అనగా ప్రత్యక్షపు గుడారము యొక్క సేవకు నేను ఇశ్రాయేలీయుల యొక్క దశమ భాగములన్నిటిని వారికి స్వాస్థ్యముగా ఇచ్చితిని

**5. దేశమును స్వాధీన పరచుకొనుటకు:- ద్వితి 1:8**

ఇదిగో ఆ దేశమును మీకు అప్పగించితిని మీరు వెళ్లి యెహోవా మీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకును వారి తరువాత వారి సంతానమునకును ఇచ్చెదనని నేను ప్రమాణము చేసిఇన దేశమును స్వాధీనపరచుకొనుడి.

**6. అవకాశమిచ్చుటకు:- యోబు 1:12**

యెహోవా ఇదిగో అతనికి కలిగిన సమస్తమును నీ వశమున ఉన్నది; అతనికి మాత్రము ఏ హానియుచేయకూడదని అపవాదికి సెలవియ్యగా వాడు యెహోవా సన్నిధి నుండి బయలు వెళ్లెను.

**❖ వాగ్దానము ఇచ్చునప్పుడు:-**

**1. ఇదిగో నీవు చెప్పిన ఈ ఊరు నాశనము చేయను:- ఆది 19:21**

ఆయన ఇదిగో నీవు చెప్పిన ఈ ఊరు నాశనము చేయను, ఈ విషయములో నీ మనవి అంగీకరించితిని.

**2. నేనొక నూతన క్రియ చేయుచున్నాను:- యెష 42:1**

ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు నేను ఏర్పరచుకొనిన వాడు నా ప్రాణమునకు ప్రియుడు అతని యందు నా ఆత్మను ఉంచియున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.

**3. క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి సృజించుచున్నాను:- యెష 65:1**

నా యొద్ద విచారణ చేయని వారిని నా దర్శనమునకు రానిచ్చితిని నన్ను వెదకని వారికి నేను దొరికితిని. నేనున్నాను ఇదిగో నేనున్నాను అని నా పేరు పెట్టబడని జనముతో చెప్పుచున్నాను.

**4. తిరిగి రప్పించెదను:- యిర్మీ 32:37**

ఇదిగో నాకు కలిగిన కోపోద్రేకము చేతను మహా రౌద్రము చేతను నేను వారిని వెళ్లగొట్టిన దేశములన్నిటిలో నుండి వారిని సమకూర్చి యీ స్థలమునకు తిరిగి రప్పించి వారని నిర్భయముగా నివసింపజేసెదను.

❖ **ఆశీర్వాద వాగ్దానము ఇచ్చునప్పుడు:-**

**ఆది 28:15** ఇదిగో నేను నీకు తోడైయుండి, నీవు వెళ్లు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరల రప్పించెదను; నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువనని చెప్పగా **ఆది 48:3,4** యోసేపును చూచి కనాను దేశమందలి లూజులో సర్వ శక్తి గల దేవుడు నాకు కనబడి నన్ను ఆశీర్వాదించి ఇదిగో నీకు సంతానాభివృద్ధి పొందించి నిన్ను విస్తరింప చేసి నీవు జనముల సమూహమగునట్లు చేసి నీ తరువాత నీ సంతానమునకు ఈ దేశమును నిత్య స్వాస్థ్యముగా ఇచ్చెదనని సెలవిచ్చెను.

❖ **హెచ్చరించునప్పుడు:-**

**1. నా జ్యేష్ఠపుత్రుని చంపెదను:- నిర్గ 4:23**

నన్ను సేవించునట్లు నా కుమారుని పోనిమ్మని నీకు ఆజ్ఞాపించుచున్నాను; వాని పంపనొల్లని యెడల ఇదిగో నేను నీ కుమారుని నీ జ్యేష్ఠపుత్రుని చంపెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడని అతనితో చెప్పుమనెను.

**2. నీరు రక్తముగా మార్చుటకు:- నిర్గ 7:17**

కాగా యెహోవా ఆజ్ఞ ఏదనగా నేను యెహోవానని దీని బట్టి తెలిసికొందువని యెహోవా చెప్పుచున్నాడు. ఇదిగో నా చేతిలో నున్న యీ కఱ్ఱతో నేను ఏటి నీటిని కొట్టుదును అది రక్తముగా మార్చబడును.

**3. కప్పల చేత బాధించెను:- నిర్గ 8:2**

నీవు వారిని పోనియ్యనొల్లని యెడల ఇదిగో నేను నీ పొలి మేరలన్నిటిని కప్పల చేత బాధించెదను.

**4. మిక్కిలి బాధకరమైన తెగులు కలుగును:- నిర్గ 9:3**

ఇదిగో యెహోవా బాహుబలము పొలములో నున్న నీ పశువుల మీదికిని నీ గుఱ్ఱముల మీదికిని వచ్చును, మిక్కిలి బాధకరమైన తెగులు కలుగును.

**5. మిడుతలను రప్పించెదను:- నిర్గ 10:4**

నీవు నా జనులను పోనియ్యనొల్లని యెడల ఇదిగో రేపు నేను మిడతలను నీ ప్రాంతములలోనికి రప్పించెదను.

**6. నా యెదుట నీ నడత విపరీతమైనది:- సంఖ్యా 22:34**

అందుకు బిలాము నేను పాపము చేసితిని; నీవు నాకు ఎదురుగా త్రోవలో నిలుచుట నాకు తెలిసినది కాదు. కాబట్టి యీ పని నీ దృష్టికి చెడ్డదైతే నేను వెనుకకు వెళ్లదనని యెహోవా దూతతో చెప్పగా

**7. మృతినొందించు వాడను బ్రతికించువాడను నేనే :- ద్వితి 32:39**

ఇదిగో నేను నేనే దేవుడను నేను తప్ప వేరొక దేవుడు లేదు. మృతినొందించు వాడను బ్రతికించువాడను నేనే గాయపరచువాడను నేనే స్వస్థపరచువాడను నేనే నా చేతిలో నుండి విడిపించువాడెవడు లేడు.

**8. వారు(శిల్పకారులు) భయపడి, సిగ్గుపడుట:- యెష 44:11**

ఇదిగో దాని పూజించు వారందరు సిగ్గుపడుదురు. ఆ శిల్పకారుల నరమాత్రులే గదా? వారందరు పోగుచేయబడి నిలువబడవలెను. నిశ్చయముగా వారు భయపడి సిగ్గుపడుదురు.

**యిర్మీ 1:15** ఇదిగో నేను ఉత్తర దిక్కున నున్న రాజ్యముల సర్వ వంశస్థులను పిలిచెదను, వారరు వచ్చి యెరూషలేము గుమ్మములలోను యెరూషలేము చుట్టు నున్న ప్రాకారములన్నిటికి ఎదురుగాను, యూదా పట్టణములన్నిటికి ఎదురు గాను తమ సింహాసనములను స్థాపింతురు.

**9. మీ దుష్టక్రియలను బట్టి మిమ్మును శిక్షించబోవుచున్నాను:- యిర్మీ 32:28**

కావున యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు ఇదిగో నేను ఈ పట్టణమును కల్దీయుల చేతికి బబులోను రాజైన నెబుకద్రెజరు చేతికిని అప్పగింపబోవుచున్నాను; అతడు దాని పట్టుకొనగా

**10. బబులోనును శిక్షించుటకు:- యిర్మీ 51:1**

యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు ఇదిగో నేను బబులోను మీదికిని దానిలో కాపురము చేసి నాకు విరోధముగ లేచిన వారి మీదికిని ప్రచండమైన వాయువును రప్పించెదను.

**11. రొట్టెయను ఆధారము లేకుండ చేసెదను:- యెహె 4:16**

నరపుత్రుడా, ఇదిగో యెరూషలేములో రొట్టెయను ఆధారమును నేను లేకుండ చేసినందున వారు తూనికె ప్రకారముగా బహు చింతతో రొట్టె భుజింతురు, నీళ్లు కొలచొప్పున త్రాగుచు విస్మయ మొందుదురు.

**12. అంతము వచ్చియున్నది:- యెహె 7:6,10**

అంతము వచ్చుచున్నది, అంతమే వచ్చుచున్నది, అది నీ కొరకు కనిపెట్టుచున్నది, ఇదిగో సమీపమాయెను ఇదిగో యిదే ఆ దినము, అది వచ్చేయున్నది, ఆ దుర్దినము ఉదయించుచున్నది, ఆ దండము పూచియున్నది, ఆ గర్వము చిగిరించియున్నది, బలాత్కారము పుట్టి దుష్టులను దండించున దాయెను.

**యెహె 39:8** ఇదిగో అది వచ్చుచున్నది, కలుగబోవుచున్నది, నేను తెలియజేసిన సమయమున అది జరుగును; ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.

**13. మీరు చేసిన దానిని మీ నెత్తి మీదకే రాజేయుదును:- యోవే 3:7**

ఇదిగో మీరు చేసిన దానిని మీ నెత్తి మీదకే రాజేయుదును మీరు వారిని అమ్మి పంపివేసిన ఆ యా స్థలములోనుండి నేను వారిని రప్పింతును.

**14. నేలను అణగద్రొక్కునట్లు నేను మిమ్మును అణగద్రొక్కుదును:- ఆమో 2:13**

**ఇదిగో పంటచేని మోపుల నిండుబండి నేలను అణగద్రొక్కునట్లు నేను మిమ్మును అణగద్రొక్కుదును.**

❖ **ధైర్యపరచునప్పుడు:–**

**1. ఒక దూతను నీకు ముందుగా పంపుతున్నాను:– నిర్గమ 23:20**

ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధపరచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను.

**నిర్గమ 32:34** కాబట్టి నీవు వెళ్లి నేను నీతోచెప్పిన చోటికి ప్రజలను నడిపించుము. ఇదిగో నా దూత నీకు ముందుగా వెళ్లును. నేను వచ్చు దినమున వారి పాపమును వారి మీదికి రప్పించెదనని మోషేతో చెప్పెను

**2. శత్రు ప్రజలను నీ యెదుట నుండి వెళ్లగొట్టెదను:– యెష 65:1**

నా యొద్ద విచారణ చేయని వారిని నా దర్శనమునకు రానిచ్చితిని. నన్ను వెదకని వారికి నేను దొరికితిని. నేనున్నాను ఇదిగో నేనున్నాను అని నా పేరు పెట్టబడని జనముతో చెప్పుచున్నాను.

**3. వారి ముఖము వలె నీ ముఖమును కఠినముగా చేసెదను:– యెహె 3:8**

ఇదిగో వారి ముఖము వలెనే నీ ముఖమును కఠినమైనదిగా నేను చేసెదను, వారి నుదురు వలెనే నీ నుదురును కఠినమైనదిగా చేసెదను.

❖ **సాక్ష్యమిచ్చుటకు:–**

**1. వారు లోబడనొల్లని ప్రజలు:– నిర్గమ 32:9**

మరియు యెహోవా ఇట్లనెను. నేను ఈ ప్రజలను చూచియున్నాను; ఇదిగో వారు లోబడనొల్లని ప్రజలు.

❖ **తీసుకున్నప్పుడు:–**

**1. ప్రతి మగ పిల్లకు మారుగా లేవీయులను తీసుకొనుచున్నాను:– సంఖ్యా 3:11,12**

మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. ఇదిగో నేను ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతి మగ పిల్లకు మారుగా ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను నా వశము చేసికొనియున్నావు. ప్రతి తొలి చూలియు నాది గనుక లేవీయులు నావారైయుందురు.

**సంఖ్యా 18:6** ఇదిగో ఇశ్రాయేలీయుల మధ్య నుండి లేవీయులైన మీ సహోదరులను తీసికొనియున్నాను; ప్రత్యక్షపు గుడారము యొక్క సేవ చేయుటకు వారు యెహోవా వలన మీకప్పగింపబడియున్నారు.

❖ **బహుమానము ఇచ్చునప్పుడు:–యెష 62:11** ఆలకించుడి, భూదిగంతముల వరకు యెహోవా సమాచారము ప్రకటింపజేసియున్నాడు. ఇదిగో రక్షణ నీ యొద్దకు వచ్చుచున్నది. ఇదిగో ఆయన బహుమానము ఆయన యొద్దనే యున్నది. ఆయన ఇచ్చు జీతము ఆయన తీసికొని వచ్చుచున్నాని సీయోను కుమార్తెకు తెలియజేయుడి.

❖ **జాగ్రత్తపరచునప్పుడు:–**మత్త 10:16 ఇదిగో తోడేళ్ల మధ్యకు గొఱ్ఱెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాముల వలె వివేకులను పావురము వలె నిష్కపటులునై యుండుడి.

పరిశుద్ధ గ్రంధములో ప్రతి అక్షరము, ప్రతి పదము ఎంతో మర్మగర్భమైనది కనుక పొల్లులతో సహా జాగ్రత్తగా అర్ధం చేసుకొని కలుపక, తీసివేయక జాగ్రత్తగా వుందాం. ప్రకటన 22:18,19 లో ఈలాగు వ్రాయబడియుంది. తస్మాత్ జాగ్రత్త............